# పండిన చెట్టు





**"ఒరేయ్, గోపీ"** అంటూ ఆత్రంగా పరుగెత్తి వచ్చాడు కృష్ణ.

"ఏరా?" అని నిర్లక్ష్యంగా పలకరించి ఊరుకున్నాడు గోపీ.

"అది కాదురా. మనిద్దరం, యింకా కొందరు కలిసి తోటలోకిపోదామా మధ్యాహ్నం?"

"ఏం? కాపలావాడిచేత తన్నులు తినడానికా? నేను రాను. నాయనమ్మని మధ్యాహ్నం మఠానికి తీసుకెడతాను" అన్నాడు గోపీ.

"పోరా, నువ్వెప్పుడూ అంతే. ముసలాళ్ల వెనక్కాతల ఉంటావు. ఆఖరుసారి అడుగుతున్నా. రావా?" అడిగాడు కృష్ణ.

'అల్లరిపనులు చెయ్యడం ఆడడం చేతకాక నాయనమ్మ వెనకాల తిరుగుతున్నానని అంటున్నాడు. వీడి పని పట్టాలుండు' అనుకున్నాడు గోపీ. "వస్తాలేరా" అన్నాడు. ఉత్సాహంగా పరుగెత్తుకుపోయాడు కృష్ణ, స్నేహితులనందరినీ పోగుచెయ్యడానికి.

గోపీ నాయనమ్మను నెమ్మదిగా ఒప్పించి "సాయంత్రం తీసుకెడతానే" అంటూ గునిశాడు. "పోరా, వెర్రి సన్నాసీ. ఎండలో పడి ఏం తిరగడం? బొంగరాలూ, గోటీబిళ్లలా ఆడుతూ గడిపేస్తే వచ్చిన అక్షరం ముక్క కాస్తా మరిచిపోతావు. నాకేం?" అని "పోనీ, ఆ రామకోటి పుస్తకం యిలా తెచ్చి పెట్టు. అదేనా రాసుకుంటాను" అని వత్తుల పెట్లోంచి కళ్లజోడు తీసి తగుల్చుకుంది నాయనమ్మ. గోపీకి కొండంత ధైర్యం వచ్చింది, నాయనమ్మ సద్దుకున్నందుకు. రామకోటి పుస్తకం యిచ్చేసి తూనీగలాగ పరుగెత్తాడు కిట్టిగాడి బృందం దగ్గరికి.

అంతా అర్జెంటుగా ఆయుధాలు సేకరించారు. జేబులనిండా పోసుకుని తోటమీదికి దాడికి వెళ్లారు.

మామిడిచెట్లు కాయల బరువుతో కొమ్మలు వాల్చి నిలిచినట్లు ఉన్నాయి. దోరగా ఉన్న ఆ మామిడికాయలు చూడగానే కుర్రవాళ్ల నోట నీరూరింది. అంతే. రాళ్ల రివ్వురివ్వున రువ్వడం, పడిన కాయ నాదంటే నాదని పోటీలుపడి లాక్కోవడం, ఆ విసరడంలో రాయి ఎవరికేనా తగిలినా కిమ్మనక ఊరుకోవడం చేస్తున్నారు. వారి గొడవ వారిదిగా ఉన్న టైములో కాపలా వాడు కర్రతోసహా ప్రత్యక్షం అయాడు. వాణ్ణి చూడ్డమే తడవుగా లేడిపిల్లల్లాగా పరుగెత్తి



మా హృదయపూర్వక
స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు

గెంగా బ్రాండ్
ఫాబ్రిక్స్

★

చేనేత దినుసులు

పేరుగాంచిన
'6000', 'యువరాజ్'
మరియు ఇతర
ధోవతి రకాలు,
2×4 లుంగీలు,
G. 51, G. 71 మల్లు రకాలు,
లాంగ్‌క్లాత్,
టీటీలు మొదలైనవి.

పవర్‌లూము రకాలు

మేలైన మంచి పద్ధతిలో
మా పవర్‌లూములందు
తయారుచేయబడిన
SM. 901, SM. 801 మల్లు
గాడా రకాలును
ధోవతులును విక్రయింపబడును.

ఎన్. అణ్ణామలై ముదలియార్
పోస్టుబాక్సు నం.79. ఈరోడ్.
ఫోన్ 122. తంతి. గెంగాబ్రాండ్.

## మీకు తెలుసా?

1 మన దేశంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినది ఎప్పుడు?

2. మహాత్మాగాంధీ సతీమణి కస్తూరిబాయి మృతిచెందినది ఎప్పుడు?

3. 1936 ఎన్నికలలో పాల్గొన్న తరువాత కాంగ్రెసు ఎన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది?

గాంధీ—ఇర్విన్ ఒప్పందం ఏ సంవత్సరంలో జరిగినది?

5. శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైనప్పుడు ఆయన వయసు ఎంత?

6. బెంగాల్ విభజించినది ఎప్పుడు?

7 బ్రిటిష్‌వారు తమ మాట నిలబెట్టుకోలేదని హిందువులు, ముస్లిములు కలిసి నిరాహారదీక్ష జరిపినది ఎప్పుడు?

(జవాబులు 27 వ పేజీలో)

## పండిన చెట్టు

చక్కా వచ్చారు కుర్రాళ్లంతా. ఆ హడావిడిలో ఒకళ్ల కాళ్లలో యింకోళ్ల కాళ్లుపడి గోపీ క్రిందపడ్డం; క్రింద మోకాలూ, పైన పై పెదవీ చిట్లడం జరిగిపోయింది. రక్తం తుడుచుకుంటూ, ఏడుస్తూ యింటిదారి పట్టాడు గోపీ. తోడుపెళ్లికొడుకులా ముఖం వేలేసుకుని కిట్టిగాడుకూడా నాయనమ్మ దగ్గరికి వచ్చాడు.

"మరేం, నాయనమ్మా, గోపీ పడ్డాడు. పెద్ద దెబ్బ తగిలిందే" — అంటూ భయంతో ఏడవడం ప్రారంభించాడు. నాయనమ్మ రామకోటి పుస్తకం పక్కనుపెట్టి పంచదార డబ్బా పట్టుకుని అరుగుమీద ఏడుస్తూ కూర్చున్న గోపీ దగ్గరికి వచ్చింది. నాయనమ్మను చూడగానే గట్టిగా ఏడ్చేశాడు గోపీ. "పరవాలేదులేరా. పంచదార అద్దేస్తే రక్తం కట్టేస్తుందిలే. అయినా ఎండవేళ యివేం పన్లు చెప్పు? కూర్చుని ఏ పుస్తకమో చదువుకోకూడదూ? ఏరా కిట్టిగా?" అంటూ కిట్టిగాణ్ణి గదమాయించింది. అసలు తనే దీనికి దారి తీసిందని తెలుస్తే తిడుతుందని "బాబాయి పిలుస్తున్నాడే. ఇప్పుడే వస్తా" నంటూ ఒకే పరుగున పారిపోయాడు కిట్టిగాడు.

"నాయనమ్మా, వాడే రమ్మన్నాడే. అందుకే వెళ్లానే" అని వెక్కుతూనే అన్నాడు గోపీ.

"కూసేగాడిదొచ్చి మేసే గాడిదని చెరిచిందిట! రానీ, చెప్తాను వాడి పని" అంటూ పంచదార డబ్బా పట్టుకుని లోపలికి నడుస్తూ "అదేమిటో! పండిన చెట్టుకే రాళ్ల దెబ్బలు!" అని నెమ్మదిగా అనుకుంది నాయనమ్మ.

'అమ్మ బాబోయ్! తోటలోకి వెళ్లాం అని నాయనమ్మ కెలా తెలిసిందో?' అని ఆశ్చర్యపోయాడు గోపీ.

—పిన్ని

## బ్రహ్మచారి

( 20 వ పేజీ తరువాయి)

ప్రాణం ఆవరించి ఉన్నదన్నమాట. ఆకలిగొని ప్రాణంతో నిండి ఉన్న ఈ బ్రహ్మచారి శరీరంతో వాయుదేవుని రూపం భిక్షమడుగుతున్నాడు" అన్నాడు.

ఋషి ఈ వివరణకు సంతోషించాడు. "బాగుంది, బ్రహ్మచారీ! నీ వివరణ చాలా బాగుంది. సత్యం. నువ్వు చెప్పింది ముమ్మాటికి సత్యం."

చివరకు బ్రహ్మచారి ఇలా చెప్పాడు "ఋషులారా! మరి మీరు నాకు భిక్షం పెట్టము పొమ్మని నన్ను తిరస్కరించడంవల్ల నాలో ఉన్న ప్రాణాన్నికూడా తిరస్కరించినట్లే కదా! అంటే మీరు ఎవరికోసమని అన్నం వండామని చెప్పారో ఆ దేవునికే ఆహారాన్ని సమర్పించడానికి నెమదీస్తున్నారన్నమాట."

ఋషులు ఆ మాటలు విని చాలా సిగ్గుపడ్డారు. గౌరవ పురస్సరంగా బ్రహ్మచారిని ఆశ్రమంలోపలకు ఆహ్వానించారు. ఆ ఋషులు కేవలం తమకున్న బాహ్యదృష్టిని పోగొట్టుకొన్నారు. ఊరికే ఉపాసనాద్వైతం బాహ్యరూపాన్ని ఆరాధించడమేకాక, అంతర్యం తెలుసుకొని ఆరాధన సాగించాలనేది అర్థం చేసుకొన్నారు.

*(ఛాందోగ్యోపనిషత్తు నుంచి)* ★